## ధాన్యం చోరీ కేసులో నిందితుల రిమాండ్

**అక్కన్నపేట,డిసెంబరు22,ప్రభాతవార్త**

మద్యంకు బానిసలుగా మారిన యువకులు తమ జల్సాల కోసం సులువుగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఇరువరు యువకులు వారికి కళ్ళ ఎదుట కనబడిన వరి ధాన్యంను చోరీ చేసి ఉడాయించి అట్టి ధాన్యాన్ని హుస్నాబాద్ పట్టణంలో ఒక దుకాణంలో విక్రయించుకున్న వైనంకు సంబంధించిన కేసులో ఇరువురు యువకులను అక్కప్పపేట పోలీసులు అరెస్ట్ చేసి రియాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు,వివరాలు ఇలా ఉన్నాయి.హుస్నాబాద్‌కు చెందిన గంటల శంకర్,వేముల కుమారస్వామిలు ఇరువురు కలిసి అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామ శివారులోని రైతువేదిక ప్రాంతంలో వరిధాన్యం చూసిన వీరు ఆ ధాన్యాన్ని తీసుకుని ఆటోలో వేసుకుని మల్లంపల్లి వైపు నుండి హుస్నాబాద్‌కు చేరుకుని పట్టణంలోని శశిధర్ ట్రేడర్స్‌లో విక్రయించుకుని అక్కడి దుకాణయజమాని ఇచ్చిన 15వేల రూపాయలను తీసుకుని అతిగా మద్యం సేవించారని ఈ కేసులో పరిశోధన సాగించిన అక్కన్నపేట పోలీసులు వారిని గుర్తించి వారిని అరెస్ట్ చేసినట్లు వివేక్ తెలిపారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్

**బెజ్జంకి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లను శుక్రవారం తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5 వేల చొప్పున రూ.15 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టా రాజ్యంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

# విచ్చలవిడిగా రేషన్ బియ్యం వ్యాపారం

### -మామూళ్ళ మత్తులో అధికారులు



లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం (ఫైల్)

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండల కేంద్రాలలో విచ్చలవిడిగా రేషన్ బియ్యంను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. అడ్డూ అదుపూ లేకుండా రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు చిన్నచిన్న కిరాణా షాపుల వద్ద మధ్యవర్తులను పెట్టుకొని వారికి అనుకూలంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో రేషన్ బియ్యం రోజురోజుకు పెరగడంతో అదే అదునుగా వ్యాపారులు పేదవారి వద్ద తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండగా వారిని ఎవరూ పట్టుకోరనే ధీమా ఎక్కువ కావడంతో ఎక్కడ చూసినా రేషన్ బియ్యం వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. అధికారులు అడపా దడపా గతంలో రెండుసార్లు రేషన్ బియ్యం పట్టుకొని సీజ్ చేసినప్పటికీ వ్యాపారులు ఏమాత్రం జంకడంలేదు. గజ్వేల్ మండలంలో సైతం రేషన్ డీలర్ల సహాయంతో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రేషన్ డీలర్ల వద్ద అత్యధికంగా రేషన్ కార్డులు పెట్టుకొని వారికి బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇచ్చి వారి వద్ద ఉన్న మధ్యవర్తులతో బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రేషన్ బియ్యం దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికలను ఆసరాగా చేసుకొని అధికారులు ఎవరూ రేషన్ బియ్యం వ్యాపారంపై దృష్టి పెట్టకపోవడంతో అక్రమ వ్యాపారులు లక్షల్లో సంపాదించుకుంటున్నారు. రేషన్ షాపుల్లో బియ్యం తీసుకున్న పేద, మధ్యతరగతి వారి వద్ద నుండి రూ.15కు కిలో చొప్పున తీసుకొని రూ.25కు కిలో చొప్పున మిల్లర్లకు అమ్ముతున్నారు.

**వడ్డేపల్లి కేంద్రంగా రేషన్ బియ్యం వ్యాపారం**

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో సేకరించిన బియ్యంను వడ్డేపల్లిలో ఉన్న మిల్లుల వద్దకు తరలించి లాభాలు గడిస్తున్నారు. వడ్డేపల్లి కేంద్రంగానే బియ్యం వ్యాపారం చేస్తున్నారు. అధికారులకు తెలిసినప్పటికి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మమూళ్ళ మత్తుకు అలవాటుపడి తనిఖీలు నిర్వహించడంలేదని పలువురు అనుకుంటున్నారు. ఒకప్పుడు బొగ్గు, ఇసుక మాఫియా ఉండేవని, అంతకన్నా ఎక్కువగా రేషన్ బియ్యం వ్యాపారం ఉందని తెలుస్తుంది. విచ్చలవిడిగా సాగుతున్న రేషన్ బియ్యం వ్యాపారానికి అధికారులు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ములుగు మండలంలో ఒక ఎఫ్‌సిఐ గోదాములోకి రేషన్ బియ్యం తరలిస్తుండగా అధికారులు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అలాగే గత నాలుగు రోజుల క్రితం జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో షెకావత్ సైదా అక్రమంగా నిల్వ చేసిన సుమారు రెండు లారీల బియ్యంను జిల్లా సివిల్ సప్లయ్ అధికారి తనుజ పట్టుకొని సీజ్ చేశారు. ఇలాంటి సంఘటనలు అధికారులు అడపా దడపా చేస్తున్నప్పటికీ పలు మండలాలలో మాత్రం రేషన్ బియ్యం వ్యాపారం ఆగడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ బియ్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.



వట్టిపల్లిలో బియ్యంను పట్టుకున్న సివిల్ సప్లయ్ అధికారులు (ఫైల్)

# నేడు ముక్కోటి ఏకాదశి

### ఉత్తర ద్వార దర్శనానికి భారీ ఏర్పాట్లు

### ముస్తాబైన వేంకటేశ్వరాలయం



విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న శ్రీ వేంకటేశ్వరాలయం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి భారీ ఏర్పాట్లు చేశారు. సిద్ధిపేటలోని మోహినిపుర శ్రీ వెంకటేశ్వరాలయంలో యేటా ముక్కోటి ఏకాదశి రోజున కనీసం లక్షకు పైగా భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శనం చేసుకుంటారు. ఈ సారి ఈ సంఖ్య లక్షా యాభై దాటుతుందని అంచనా వేస్తున్నారు. భక్తుల తాకిడి అధికంగా వుండనున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సర్వాంగ సుందర ంగా ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. భక్తుల కోసం బ్యారికేడ్లతో 5 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గాంధీ నుంచి వెంకటేశ్వర దేవాలయం రోడ్డులో మూడు క్యూ లైన్లను ఏర్పాటు చేయగా అందులో ఒకటి ధర్మ దర్శనం, రెండోది రూ.వంద టికెట్ దర్శనం, మూడోది డోనర్ దర్శనం లైను కేటాయించమన్నారు. అలాగే అలయం వెనుక వైపు గల వికాస తరంగిణి రోడ్‌లో విఐపి లైన్, మరోటి స్థానిక వార్డు ప్రజలు దర్శనం చేసుకోవడాకి అవకాశం కల్పించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్‌అండ్‌బి గెస్ట్ హౌస్, చర్చి మైదానం, హై స్కూల్ మైదానం బాలికల హై స్కూల్ మైదానాన్ని భక్తుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామి వారిని దర్శించుకోవడానికి సకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. ఈనెల 23న ఉదయం 4 గంటలకు అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహిస్తారు. దేవుని పల్లకి సేవ ఉత్సవ ద్వారం గుండా వెళ్లిన తర్వాత భక్తుల దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు. శ్రీ వైష్టవ సాంప్రదాయంలో పవిత్ర మాసమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి రోజున లోక కళ్యాణార్థం వైకుంఠ నాథునితోపాటు ముక్కోటి దేవతలు భక్తులకు దర్శనమివ్వడానికి వస్తారని ప్రతీతి. ఈ ఒక్క రోజు మాత్రమే దేవాలయ ఉత్తర ద్వారం గుండా భక్తులు ఆలయంలోకి వెళ్లి స్వామిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయనే నమ్మకం

## ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకునేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం సంగారెడ్డిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఈఆర్ఓలు, ఏఈఆర్‌వోలతో ఓటరుజాబితాపై వచ్చిన అభ్యంతరాలు, పరిష్కరణ, పోలింగ్ కేంద్రాల క్రమ బద్దీకరణ, శుద్ధమైన ఓటరు జాబితా రూపకల్పన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 6న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి జనవరి 22 వరకు అభ్యంతరాలు, క్లైయిమ్స్‌ను స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీ లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించి ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పున్వ్యవస్తాకరణ చేయాలని, ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలుంటే ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. 100 సంవత్సరాల వయసు నిండిన వారి క్షేత్ర స్థాయిలో వివరించాలన్నారు. 1500కు మించి ఓటర్లు ఉన్న చోట అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించి శుద్ధమైన ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. జిల్లాలో క్రిస్మస్ వేడుకల నిర్వహణ క్రీస్టియన్ లబ్దిదారులకు బహుమతుల ప్యాక్‌ల పంపిణి త్వరిత గతిన చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్గి గ్రామ శివారులో రాష్ట్ర సరిహద్దులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం (పిడిఎస్ బియ్యం)ను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామ నాయుడు పేర్కొన్నారు. ఎస్ఐ రామనాయుడు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మల్గి గ్రామ శివారు నుంచి 42 బస్తాల్లో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్నట్లు రెవిన్యూ శాఖకు సమాచారం అందడంతో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ యం సాయి రవి తన సిబ్బందితో అక్రమంగా తరలుతున్న వాహనాన్ని పట్టుకుని రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారన్నారు. పట్టుకున్న రేషన్ బియ్యంను జహీరాబాద్‌లోని ఎంఎల్‌సి పాయింట్‌కు తరలించారన్నారు. బియ్యంను తరలిస్తున్న వాహనాన్ని పోలీసు ఠాణాకు తరలించామన్నారు. వాహనాన్ని తోలుతున్న కర్ణాటకలోని కాశీంపూర్‌కు చెందిన బస్వరాజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.



అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు

# యువత దేశం కోసం కృషి చేయాలి : కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, డిసెంబర్22 ప్రభాతవార్త:** జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన వారోత్సవాల్లో భాగంగా స్థానిక వైస్రాయ్ గార్డెన్‌లో శుక్రవారం జిల్లా స్థాయి యువజన వారోత్సవాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ భారత దేశం చాలా పెద్ద దేశం అని, భారతదేశంలో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలను, భాషలను యువత గౌరవించాలని, యువత దేశం కోసం కృషి చేయాలని పలుపునిచ్చారు. మాతృభూమి పైన గౌరవం, ప్రేమను కలిగి ఉండాలన్నారు. యువత శక్తి గొప్పదని, యువత ఎన్నో ఆధ్యతలను కలిగి ఉండాలన్నారు. మెదక్ జిల్లాలో యువత అసెంబ్లీ ఎన్నికల్లో చాలా మంది నూతన ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించి రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగంలో మెదక్ జిల్లాకు ద్వితీయ స్థానం దక్కిందన్నారు. యువత సన్మార్గంలో ప్రయాణం చేయాలన్నారు. యువత ప్రాథమిక విద్య నుంచే బేసిక్స్ మీద పట్టు సాధించాలని, ప్రాథమిక స్థాయి నుంచే విజ్ఞాన నిర్మాణంలో శాస్త్రాల మీద పట్టు సాధించి ఉన్నత స్థాయిలో యూపీఎస్సీ, గ్రూప్1, గ్రూప్2 లాంటి ఉన్నత ఉద్యోగాలను సాధించి కన్న తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచాలన్నారు. ఉన్నతమైన భవిష్యత్ కోసం కళలు కనాలన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రాథమిక విద్యలో తొలిమెట్టు, 6వ తరగతి నుండి 9వ తరగతి వరు ఉన్నతి 10వ తరగతి వరకు లక్ష్య లాంటి ఎన్నో నూతన విద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ కార్యక్రమాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి సెల్ ఫోన్లు, యూట్యూబ్, సోషల్ మీడియా లాంటి వాటి మీద సమయం వృధా చేసుకోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్, లిక్కర్ లాంటి వాటిని సమూలంగా నిర్మూలిస్తుందని, డ్రగ్స్, లిక్కర్ జోలికి పోకుండా యువత సన్మార్గంలో ప్రయాణించి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు, జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి యువజన వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

# చెల్లింపులలో చేతివాటం..రూ.5లక్షలు కోత

### -గుత్తేదారులకు పాలక మండలి, అధికారులు వత్తాసు

### -ఏడాదిలో 6వేల చీరలు పంచారట

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** గుడినే కాదు గుడిలోని లింగాన్ని మింగేశారు అన్న సామేతకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, పాలక మండలి తీరుగా ఉంది. పుణ్యక్షేత్రంలో ఒడి బియ్యం, పూజా సామాగ్రి ప్రోగు, విక్రయాలు ఏడాది పాటు నిర్వహించుకునేందుకు దేవాదాయ ధర్మాదా శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ టెండర్లు నిర్వహించి హెచ్చు స్థాయిలో వేలం పాట పాడి హక్కులను కైవశం చేసుకుని ఏడాది పాటు విక్రయాలు, ప్రోగు చేసుకుని ఆలయానికి చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకుండా కిస్తులు కట్టకుండా దాట వేస్తూ వచ్చారు. ఈ మారు టెండర్లు నిర్వహించేందుకు అధికారులు సమయం రావడంతో టెండర్లలో పాల్గొనాలంటే శాఖకు బకాయిలు లేకుండా ఉండాలని గుర్తించిన గుత్తేదారులు తాము చెల్లించాల్సిన సొమ్ములో తమకే శాఖ ద్వార డబ్బులు రావాల్సి ఉందని తమ చెల్లింపులలో కోత విధించాలని పాలక మండలి, అధికారులకు వారు ఆలయ అధికారులకు ఇచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కుబడి రూపంలో సమర్పించిన 5లక్షల రూపాయల మేర ఆదాయానికి గండి కొట్టేందుకే కాకుండా తమకు నష్టం వాటిల్లిందని, తాత్కాలిక షెడ్డు ఏర్పాట్లకు ఒకన లక్ష యాభై వేల రూపాయలు వెచ్చించినట్లు వాటి తాలూకు సొమ్ములు కూడా కోత విధించాలని పాలక మండలి, అధికారులు వినతి పత్రం సైతం సమర్పించి డబ్బులు తగ్గించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో గుత్తేదారు సైతం తమకు సైతం చెల్లింపులలో వెసలు బాటు కల్పించాలని కోరుతుండటంతో ఇరువురు గుత్తేదారులకు చెల్లింపులలో 5లక్షల చొప్పున 10లక్షల రూపాయల సొమువును ఆలయ ఆదాయం నుంచి కోత విధించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆలయ అభివృద్ధి కోసం పాటు పడాల్సిన పాలక మండలి, అధికారులే ఆలయ ఆదాయానికి సున్నం పెట్టే గుత్తేదారులకు వత్తాసు పలకడం భక్తులకు విస్మయాన్ని కల్గిస్తోంది.

**-నిబంధనలు ఇలా-పాటించరుమరి ఎలా...**

ఏడుపాయల పుణ్యక్షేత్రం వద్ద ఏడాది పాటు వక్రయాలు, ప్రోగు చేసుకునే హక్కుల కోసం నిర్వహించిన టెండర్లను వేలం పాటలో దక్కించుకున్న గుత్తేదారులు వేలం పాట డబ్బుల చెల్లింపు సమయంలో కుంటి సాకులతో తమకు రాయితీ విధించాలని కోరుతూ ఆలయానికి నష్టం వాటిల్లేలా చేస్తున్నారు. వేలం పాట నిబంధనలు ఉలఘిస్తూ గుత్తేదారులు ఆలయానికి అందాల్సిన ఆదాయాన్ని కోత విధిస్తూ రావడం విస్మయాన్ని కల్గిస్తోంది.

**-6 వేల చీరుల...5లక్షలు...**

ఆలయానికి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు (విఐపిలు)లకు ఆలయ మర్యాదలలో భాగంగా శాలువాలు, చీరలు అందించి సత్కరించడం ఆనవాయితీగా వస్తోంది. గుత్తేదారులు 6 వేల చీరలను ఆలయ అధికారులకు ఇచ్చినట్లు, అందుకు తాము చెల్లించే సొమ్ములో 5 లక్షల రూపాయల కోత విధించాలని వినతి చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అనునిత్యం అమ్మవారి అభిషేకానికి ఒక చీరను ఇవ్వాల్సి ఉంటుంది. ఏడాదికి 365 చీరలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి. అమ్మవారికి అభిషేకం చీరలు శాఖ వారికే చెందుతుంది. కానీ ఇక్కడ మాత్రం అలా చేయకుండా భక్తులు అమ్మవారి అభిషేకం కోసం సమర్పించిన చీరలు సైతం తీసుకోవడం విడ్డూరంగా ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు.

**-కరోనా సాకు-ఆదాయం బాగు...**

2020 మార్చి మాసంలో కరోనా కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 23న దేశం మొత్తం లాక్ డౌన్ విధించిన విషయం పాఠకులకు విధితమే. మూడు మాసాల అనంతరం లాక్‌డౌన్ ఎత్తేయడంతో యదావిధిగా ఆలయంలో కార్యక్రమాలు కొనసాగుతూ వచ్చాయి. టెండర్లు పొందిన గుత్తేదారులు కరోనాతో ఆలయాన్ని మూసేయడంతో తమకు నష్టం వాటిల్లిందని హోర్లును గుత్తేదారులు ఆశ్రయించారు. ఒక ఏడాది పాటు ఎలాంటి వేలం పాటలు పాటలో పాల్గొనకుండానే తమ హక్కులను నిర్వహించుకున్నారు. ఈ విషయమై ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా దేవాదాయ ధర్మాదాయ శాఖకు చీరలు అందించినందుకు కోత విధించమన్న మాట వాస్తవమే అని ఇతర గుత్తేదారు నష్టం వాటిల్లిందని వినతి పత్రంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

### -తాగునీరు, కరెంటు సమస్యపై అధికారులను నిలదీసిన సర్పంచ్‌లు




మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

**కొల్చారం, డిసెంబర్22 ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మంజుల అధ్యక్షతన వాడి వేడిగా జరిగింది. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. మండలంలో ఉన్న సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎనగండ్ల గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదర్కుంటున్నారని సర్పంచి దమ్మన్నగారి వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో కరెంట్ సమస్య ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ముందు తన గోడును విన్నవించారు. రాంపూర్ సర్పంచి రాంరెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల ఇప్పటి వరకు గ్రామానికి రాలేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొల్చారం, రంగం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు రమేష్ నాయక్, హర్షితలు మాట్లాడుతూ మండలంలోని వైద్యశాలల్లో డెలివరీలు జరుగుతున్నాయని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య పెరుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎంపీపీ మంజుల మాట్లాడుతూ వైద్యాధికారులు సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులకు సమాచారం తెలపకుండా కార్యక్రమాలు చేపట్టడం సమంసజం కాదని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. పీఆర్ ఏఈ మాట్లాడుతూ నెల రోజుల్లో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ప్రారంభోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, మండల ప్రజాపరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారిన, ఏపీఎం సుశిల్య, వెటర్నరీ వైద్యురాలు ఫర్హీన్ ఫాతిమా, ఏఈలు మహేష్, శ్రీకాంత్, ఎంపీవో నర్సింలు, సర్పంచులు దమ్మన్నగారి వీరారెడ్డి, నెల్లి కిష్టయ్య, తిరుణగారి గోదావరి వెంకట రాములు, పట్లూరి రాంరెడ్డి, బండి సుజాత రమేష్, శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, ఎంపీటీసీలు సామల మమత యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న సర్పంచులు

## సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి**



రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం నాయకులు మహాదేవి,అశ్విని

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని అధికారికంగా జరిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లం మహాదేవి మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాల క్రితం అప్పటి పరిస్థితులు మహిళలను వంటింటికి అంకితం చేసి బయట సమాజాన్ని చూడకుండా ఆంక్షలు విధించే ఆనాటి సమాజంలో తన భర్త ద్వారా చదువు నేర్చుకొని వేలాదిమంది మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన గొప్పతల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. అలాంటి ఆ తల్లి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌ను కోరగా అతను సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి, తొందరలోనే మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయిపూలేల జయంతులను అధికారికంగా ప్రభుత్వం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఈవిషయమై మీకు పూర్తి హామీ ఇస్తున్నానని అనడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సంక్షమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని ముదిరాజ్‌తో పాటు కొన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ఆంజనేయశర్మ



మంత్రి సురేఖను సన్మానిస్తున్న చాకరిమెట్ల చైర్మన్ ఆంజనేయశర్మ

**శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ భాస్కరాయిని ఆంజనేయశర్మ హైదాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందుతున్న చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం విశేషాలను చైర్మన్ ఆంజనేయ శర్మ మంత్రి కొండా సురేఖకు వివరించారు. చాకరిమెట్ల దేవస్థానాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తప్పకుండా సందర్శిస్తానని అన్నట్లు చైర్మన్ ఆంజనేయశర్మ మీడయాకు తెలిపారు.

## మెదక్ పార్లమెంట్ నుండి పోటీ చేసే అవకాశం ఇవ్వండి

**-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన అంకగల్ల సహదేవ్**



పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరుతున్న అంకగల్ల సహదేవ్

**అమీన్‌పూర్, డిసెంబర్22 ప్రభాతవార్త:** బీజేపీ అభ్యర్థిగా మెదక్ పార్లమెంట్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సభ్యులు అంకగల్ల సహదేవ్ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ టికెట్ విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించి టికెట్ ఇవ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. తాను కొన్ని సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి విధేయులుగా పనిచేస్తూ నిరంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని, పార్టీలో వివిధ పదవలు చేపట్టడం ద్వారా కార్యకర్తలకు అండగా నలిచి భరోసా ఇవ్వడం జరిగిందని చెప్పుకొచ్చారు.

## బిజెపి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండించాలి

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్‌సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులు 146 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఎం అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్లమెంటు భవనానికి భద్రత లేకుండా పోయిందన్నారు. భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు, కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో పార్లమెంటులో లోక్‌సభలో నుంచి 146 మంది ప్రతిపక్షాల ఎంపిలను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్లుగా స్పీకర్ ప్రకటించడం ఎమిటని ప్రశ్నించారు. 146 ఎంపిలను సస్పెండ్ చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, బండకింది అరుణ్‌కుమార్, రెడ్డమైన అరవింద్, కొండం సంజీవ్‌కుమార్, దాసరి సురేష్, దాసరి సురేష్, గుండె పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

# దేశంలోనే పత్తి సాగులో రాష్ట్రం మూడో స్థానం

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

**మర్కుక్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** దేశంలోనే పత్తి సాగులో మహారాష్ట్ర, గుజరాత్ మొదటి, ద్వితీయ స్థానాలలో ఉండగా ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం మర్కుక్ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. రైతులు వీక్షించడానికి స్టాళ్ళను ఏర్పాటు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ నల్కర్ మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు అవుతున్నప్పటికీ ఉత్పత్తి శక్తి తక్కువగా ఉండడం, ఉత్పత్తి శక్తిని పెంచడానికి సిఎస్ఐఆర్ నాగ్‌పూర్ వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతి ప్రాజెక్టును చేపట్టి సిద్దిపేట జిల్లాలో 700 ఎకరాలకు పైగా పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ పల్లవిలు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్దతిలో వంగడాలు పంట కాలం తక్కువగా ఉండడం వల్ల కాయలు మరియు పూత త్వరగా పూస్తూ 20 నుండి 30 వరకు కాయలు వస్తాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. వరిలో విత్తనం వెదజల్లే పద్దతిలో రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్దతిలో ఎకరాకు 25 నుండి 30 కేజీల విత్తనం అవసరముంటుందని, నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందన్నారు. నారుమడికి రూ.2వేలకు పైగా ఖర్చు కాగా వరి నాటు కోసం ఎకరాకు కూలీల ఖర్చు రూ.5 నుండి 6 వేల ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్దతిలో వరి సాగు చేయడానికి ఎకరానికి 8 నుండి 10 కిలోలు విత్తనం అవసరమవ్వగా కూలీలు ఖర్చు అసలే ఉండదని, ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు విత్తనం వేసుకోవచ్చన్నారు. దీంతో ఎకరానికి 6 వేల నుండి 8వేల ఖర్చు మిగులుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అనిల్‌కుమార్, ఏఓలు నాగేందర్‌రెడ్డి, వసంతరావు, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రవి, ప్రతాప్‌రెడ్డి, ఏఈఓలు విష్ణువర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత మేళాతో గ్రామీణ విద్యార్థులకు మేలు : విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి



గణిత మేళాను ప్రారంభిస్తున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామనుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణిత మేళను ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెరిగి గణిత సమస్యలను సులభంగా చేయగలుగుతరన్నారు. గణిత నమూనాలతో మేళాను ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు రూపొందించిన 60కి పైగా నమూనాలను పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురి, హెచ్‌ఎం విఠల్ నాయక్, ఉపాధ్యాయులు రామస్వామి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు హారతి, కనకయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు రాజా వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దుద్దెడ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు పుష్పాంజలి ఘటించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు శశిధర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీదేవి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాలలో**

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితశాస్త్రం మానవులతో విడదియరాని సంబందం కలిగి ఉందన్నారు. గణిత శాస్త్రంను విద్యార్థులు ఇష్టంగా నేర్చుకొవాలని సూచించారు. గణిత మేళాను నిర్వహించడానికి ముఖ్య కారణమైన గణిత ఉపాధ్యాయుడు విజేందర్‌రెడ్డిని అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పెద్ద సాయిగారి యాదగిరి, ఎస్‌ఎంసి చైర్మన్ మల్లేశం, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార సంఘాలను బలోపేతం చేయాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న

**కోహెడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మత్స్యకారులు అర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాక అధ్యక్షులు పిట్టల రవీందర్, ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ (ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ అధ్వర్యంలో మత్స్యకార సంఘం ఏర్పాటులో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయని ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధి మూగ జయశ్రీ తెలిపారు. సంఘాల్లో ప్రతి మత్స్యకారుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ఆలయాల ముస్తాబు

**గజ్వేల్ టౌన్/వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని వర్గల్ మండలకేంద్రంలోని శ్రీ విద్యాధరి క్షేత్రంతో పాటు మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయాన్ని, గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయం, శ్రీ వెంకటేశ్వరాలయంతో పాటు వివిధ ఆలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా వెళ్ళి స్వామివారలను దర్శించుకోవడానికి భక్తులు శనివారం తెల్లవారుజాము నుండే ఆలయాలకు వెళ్ళడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## నాచగిరిలో అయ్యప్ప మహా పడిపూజ



ప్రతాప్‌రెడ్డిని సన్మానించి క్యాలెండర్ అందజేస్తున్న గురుస్వామి

**వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** నాచగిరిలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వామి మహా పడిపూజను స్వాములు భక్తిలతో నిర్వహించడం జరిగిందన్నారు. నియమనిష్టలతో స్వామివారి మాలను వేసుకున్న స్వాములకు అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు ప్రతాప్‌రెడ్డిని శాలుతో సన్మానించి అయ్యప్పస్వామి నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లవి ప్రశాంత్‌కు బాసటగా హరీష్‌రావు

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** బిగ్‌బాస్ సీజన్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్ మంగళవారం రాత్రి కొల్గూరులో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఇట్టి విషయంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పల్లవి ప్రశాంత్‌కు బాసటగా ఉంటానని వారి కుటుంబసభ్యులకు ఫోన్‌లో ధైర్యం చెప్పారు. ప్రశాంత్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. హరీష్‌రావు ఆదేశాలతో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కొల్గూరు ఎంపిటిసి గొడుగు జ్యోతి స్వామిలు చంచల్‌గూడ జైలులో ఉన్న ప్రశాంత్‌ను కలిసి అనంతరం వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పినట్లు తెలిపారు.

## బేగంపేట పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

**రాయపోల్,డిసెంబర్22 ప్రభాతవార్త** రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని అంగరంగ వైభవంగా వేడులకనునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారిని నర్సమ్మ, గ్రామ సర్పంచ్ మద్దప్రవీన్ లు హజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ లను వారు ప్రారంభించారు.కార్యకమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి,ఎంఎన్ఓ సత్యనారాయణ,ఎస్ఎంసీ చైర్మన్ స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సేవ చేయడమే తమ ట్రస్టు లక్ష్యం : లక్ష్మణ్

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎనలేని సేవలు అందిస్తున్నామని చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం తలకొక్కుల చంద్రకళ 8వ వర్ధంతి సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో 120 మంది పేదలకు స్టీల్ బకెట్లను అందజేయడం జరిగింది. అనంతరం ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మా ట్రస్టు ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వినూత్న సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేపడుతున్నామని, నిరుపేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి తలకొక్కుల దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి, స్వరూప, శ్రీలత, ఆడెపు వెంకటలక్ష్మి, కృష్ణమూర్తి, కె.సరోజినిదేవి, అంబటి రాంప్రసాద్, టి.మణికాంత్, డాక్టర్ కృష్ణకాంత్, సతీష్, గజ్వేల్ మార్కండేయ దేవాలయ ప్రతినిధులు దేవులపల్లి రాజారాం, మాదాసు జగదీశ్వర్, దొంతుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత జాతీయ స్థాయి వరకు ఖ్యాతి పెంచాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత దేశం అత్యధిక యువ జనాభా కలిగిన దేశం అని సిద్దిపేట ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శాడ సత్యనారాయణరెడ్డి అన్నారు. జిల్లా యువజన సంక్షేమశాఖ అధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో యువత యొక్క పాత్ర అమోఘమైందని రాష్ట్ర సాధనలో యువతి, యువకులు చేసిన పోరాట ఫలితమే స్వరాష్ట్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. తెలంగాణ సాంస్కృతి వైభవాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా అచరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహిత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింహులు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతీ యుకవకులను సాంస్కృతిక రంగాల్లో అలాగే క్రీడ రంగాల్లో రాణించడానికి ప్రత్యేకమైన పాలసీని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పరచాలన్నారు. యువజన సంక్షేమ, క్రీడల శాఖ అధికారి జొన్నల నాగేందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంటెంట్ కిరణ్‌కుమార్, యువజన అవార్డు గ్రహీతలు సుభాష్‌చంద్రబోస్, అధికం రాజు, న్యాయ నిర్ణయేతలు బాలకిషన్, మహేందర్, ముక్కపల్లి శ్రీనివాస్, స్వామి, యువజన సంక్షేమశాఖ సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, నాగార్జున, ప్రవీణ్, జైన్ విజయ్, వివిధ గ్రామాల యువతీ, యువకులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన 8 విభాగాల వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపానున్నారు.



జిల్లా యువజన ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో కీర్తి

**-న్యాక్ ఏగ్రేడ్ సాధించిన డిగ్రీ కళాశాల**

**-సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నో యేండ్ల కీర్తి కలిగిన ఎంతో మంది చదివి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో కీర్తి ఘటించింది. న్యాక్ గ్రేడింగ్‌లో మరో ముందడుగు వేసింది. ఇటీవల న్యాక్ బృందం సిద్దిపేట డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ డిగ్రీ కళాశాల ఏ+ గ్రేడ్‌గా గుర్తింపునిచ్చారు. రాష్ట్రంలో ఖమ్మం మొదటి స్థానంలో నిలువగా సిద్దిపేట డిగ్రీ కళాశాల రెండో స్థానంలో నిలిచింది. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్‌లో ఏ+ గ్రేడ్‌తో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ఎంతో శ్రమతో కళాశాలను వరుసగా నాల్గోవ సారి న్యాక్ గుర్తింపును పెంచుకుంటూ పోతున్న అధ్యాపకుల కృషికి అయన అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కళాశాలకు మరిన్ని గుర్తింపులు తీసుకరావాలన్నారు. సమిష్టి కృషికి పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## రవీందర్‌నాయక్‌కు ఘనంగా సన్మానం



రవీందర్‌నాయక్ సన్మానిస్తున్న నారాయణఖేడ్ డివిజన్ డాక్టర్లు రాజేశ్వర్ అమృత్‌రాజు తదితరులు

**నారాయణఖేడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకులుగా నూతనంగా నియామకమైన డాక్టరు బి.రవీందర్‌నాయక్ బాధ్యతలు స్వీకరించడంతో రాష్ట్ర ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో నారాయణఖేడ్ డివిజ్దన్ డాక్టర్లు రాజేశ్వర్, డాక్టరు అమృత్‌రాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ప్రధాన కార్యాలయంలో డాక్టరు బి.రవీందర్‌నాయక్‌కు నారాయణఖేడ్ డివిజన్ డాక్టర్లు పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జట్ల బాస్కర్, ముంతాజ్‌అలీ, పాల్గొన్నారు.

### కవ్వంపల్లిపై అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**బెజ్జంకి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభలో గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణపై ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు మెట్ట నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. సభ కేవలం సమస్యల పరిష్కారానికే తప్ప సవాల్లు చేయడానికి కాదనే విషయం అక్బరుద్దీన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

## సృజనాత్మకతతో యోచించి ఉన్నతంగా ఎదగాలి

**హుస్నాబాద్,డిసెంబరు22,ప్రభాతవార్త** జాతీయ సేవావిభాగం ఆధ్వర్యంలో హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం గణితశాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి రవిందర్,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డి కరుణాకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణితశాస్త్ర ప్రామముఖ్యతను తెలియచేస్తూ విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిస్తూ అవగాహర చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడమే కాకుండా ఉత్తమ ఫలితాలను సాధించి ఇంజినీరింగ్‌తో పాటు వైద్యరంగంలో సైతం రాణించేలా వైద్యకోర్సులను అభ్యసించేలా మంచి ర్యాంకులను సాధించే అవకాశాలను ఒడిసిపట్టుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉపన్యాసకబృందంలో ఎస్ కవిత,కె స్వరూన,ఎ సంపత్,గన్నెబోయిన కవిత,రాజేంద్రప్రసాద్,వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిడిఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఎలైట్ ఎక్స్‌పో వేడుకలు

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ హైస్కూల్‌లో శుక్రవారం ఎలైట్ ఎక్స్‌పో-2023 వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో పోలింగ్‌పై అవగాహన కోసం నమూనా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ కళాత్మక ప్రదర్శనలు, నృత్యం, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిడిఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మి నర్సింహ్మారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానం యొక్క పెంపుదల అనే అంశంతో ఎక్స్‌పో-2023, మరియు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం 23 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన జిడిఆర్ స్కూల్‌కు విశేష ఆదరణ లభించిందన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాఠశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో జిడిఆర్ స్కూల్‌ను మరింత ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి శిల్పారెడ్డి, మనోజ్‌కుమార్, మాధవిరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, యజాజ్ అహ్మద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌గౌడ్ నేతృత్వంలో రవాణాశాఖ మరింత బలోపేతం



రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్న ం ప్రభాకర్‌గౌడ్‌కు పుష ్పగుచ్చం అందజేసి సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజు అధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు హైదారాబాద్‌లో శుక్రవారం మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌గౌడ్ నేతృత్వంలో రవాణా సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అదేశాల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు అనందంగా సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చితీరుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, సిద్దిపేట నియోజకవర్గం అధ్యక్షులు బడేకొల్ రాకేష్ యాదవ్, నాయకులు మొగిలి రాకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబులకు జైలుశిక్ష

**ములుగు, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలుశిక్ష పడినట్లు ములుగు ఎస్ఐ విజయ్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల మద్యం తాగి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ముగ్గురికి గజ్వేల్ అడిషనల్ జిఎఫ్ఎం కోర్టు జడ్జి ప్రియాంక రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోయే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం సేవించే ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ బాధ్యతలను గుర్తుంచుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

## ఘనంగా జిల్లాస్థాయి యువజనోత్సవాలు

### -అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** కళాకారుల్లో దిగి ఉన్న కళలను వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరు కళాకారులను ప్రోత్సాహించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజ ఉత్సవాలు-2024 నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. యువజనోత్సవాలలో 15-29 సంవత్సరాలు యువతీ యువకులకు జానపద గ్రూప్ సాంగ్, గ్రూప్ డాన్స్, సోలోసాంగ్, డ్యాన్స్ అంశాలలో పోటీలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మరుగున పడుతున్న సాంప్రదాయాలను వెలికి తీయాలన్న సదుద్దేశంతో పాటు యువకుల్లో దిగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సాహించేందుకు ఆట, పాట, నృత్యం, మాట, హావభావాలతో ప్రజల్లోకి తీసుకుపోతున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో 120 మంది కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ నగేష్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రామచందర్‌రావు, సిడబ్ల్యుఓ సంధ్యా రాణి, న్యాయ నిర్ణేతలు, యువత, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ ఆలయంలో కలెక్టర్ దంపతుల పూజలు



దత్తాత్రేయ ఆలయాన్ని దర్శించుకుంటున్న కలెక్టర్ శరత్ దంపతులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాదుర గ్రామంలోని దత్తాచల క్షేత్రంలో కొలువున్న దత్తాత్రేయ ఆలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరకున్న కలెక్టర్ దంపతులను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ దంపతులకు అర్చకులు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందచేశారు.

## పాల్యారంలో పంచాయతీ భవనం ప్రారంభం

**ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని ప్యాలారంలో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ సంజీవమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కపురం శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం, నాయకులు రాజ్‌కుమార్, ఆయా గ్రామాల పంచాయితీ అధికారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న మోడి ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్



అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ విమర్శించారు. పార్లమెంట్‌లో అకారణంగా ఇండియా కూటమికి చెందిన ఎంపిలను బిజెపి ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తు శుక్రవారం నర్సాపూర్‌లోని అంబేద్కర్‌చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడి, దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపిలు ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ఇండియా కూటమి ఎంపిలను సస్పెండ్ చేయడం సరి కాదన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, రవిందర్‌రెడ్డి,ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, నాయకులు కమలాపూల్‌సింగ్, హంసీబాయి, వినోద, నరెందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, రిజ్వాన్, డి.ఆంజనేయులుగౌడ్, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, రామాగౌడ్, షేక్‌అలీ, ఉదయ్‌కుమార్,శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్ రెడ్డిపల్లి మాణిక్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21,ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన శ్రీలత,కిష్టయ్యల కూతురు శ్రావణిల వివాహం శుక్రవారం నాడు జరుగగా మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు పుస్తె మట్టెలను పంపగా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామచంద్రం వారికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పద్మ, మల్లేషం, నర్సింలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంట సమీపంలోగల లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలోశుక్రవారం క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వమించారు. ఈ సందర్బంగాలోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి అధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను చర్చి నిర్వాహకులు హనోక్ కృష్ణ,హెప్జిబా రేణుక తో పాటు ముఖ్య అతిథులు పాస్టర్స్ సువర్ణరాజు(జెఎల్ఎం) ఎలివా,(హైద్రాబాద్) అబ్రహం (వరంగల్) జోశునన్న(హైద్రాబాద్)లతో ఆటు కుటుంభ సభ్యుల చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెంగడరనను ఆవిష్కరించారు. ఆదేవిదంగా ఈ చర్చి అధ్వర్యంలో పేద మమజళలకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా సువర్ణరాజు, హనోక్‌కృష్ణ లు మాట్లాడుతూ క్రిస్టమస్ వేడుకలను ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకోవాలని వారు ఏసుక్రీస్తు బక్షదనలు దేవానికి ఎంతో మేలు కలుగ చేస్తాయని ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించి పునీతులు కావాలని వారు కోరారు. లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి వాతావరణంలో దేవుడైన ఏసుదైవం కలిగిఉంటుందని వారు గుర్తు చేవారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫలన చైర్మన్ మురళీయాదవ్, గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్, ఉప సర్పంచ్ కడారి నాగరాజు, ప్రభు, బాల్‌రాజు, బిక్షపతి గౌడ, క్రైస్తవులు దేవదాస్పల, అమోస్ ఫీటర్‌పాల్, లాజర్స్,దివ్యజ్యోతి, స్మరనన,గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న చర్చి నిర్వాహకులు

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**-ప్రజాప్రతినిధులు, అధికారులు డుమ్మా**

**నలుగురు సర్పంచ్‌లు ఇద్దరు ఎంపిటిసిలు హాజరు**

**-మూడు పంచాయతీ భవనాలకు నిధులు**



మండల సభకు హాజరైన నలుగురు సర్పంచులు

**అల్లాదుర్గం, డిసెంబరు 22, ప్రభాతవార్త:**
ఎంపిపి అధ్యక్షులు అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం తూతు మంత్రంగా సాగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు మాసాలకు ఒక మారు నిర్వహించే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాల్సి ఉండగా శుక్రవారం నిర్వహించిన సమావేశానికి కేవలం 4 సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసి సభ్యులే హాజరయ్యారు. పశువైద్యాధికారి, అటవీ శాఖ, ఎక్సైజ్ శాఖ, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం నీరు తమ ఇంటికి రావడం లేదని అల్లాదుర్గం సర్పంచ్ అంజి యాదవ్ అన్నారు. తనకే నీరు రాకుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముప్పారం, అప్పాజిపల్లి తండాలలో నీటి సమస్య ఉన్నట్లు, సమస్యను పరిష్కరించాలని మిషన్ భగీరథ ఏఈ రఘునాథ్‌కు సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల్లోని చిన్నారులకు సరఫరా చేస్తున్న సరుకుల విషయంలో గ్రామ సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వడం లేదని సీతానగర్ సరపంచ్ లక్ష్మణ్ విచారం వ్యక్తం చేశారు. మండలంలోని గొల్లకుంట, నడిమి తండా, సీతానగర్ గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి 20 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు అయినట్లు పంచాయితీరాజ్ ఏఈ విజయ్ తెలిపారు. సీతానగర్ పంచాయితీ భవన నిర్మాణాన్ని ప్రారంభించినట్లు, మిగిలిన రెండు పంచాయితీ భవనాల నిర్మాణాలకు స్థలం కేటాయించకపోవడంతో నిర్మాణం పనులు ప్రారంభం కాలేదన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలకు ప్రతిపాదనలు పంపినట్లు విద్యుత్ అధికారి తెలిపారు. సమావేశంలో ఎంపిడిఓ శంకర్, ఆర్టీసి అధికారులు, ఐసిడిఎస్, ఐకెపి, ఏపిలో, సర్పంచ్‌లు అంజయ్య, బేతయయ, రాజు, లక్ష్మణ్, ఎంపిటిసి సభ్యులు జెమినీ బాయి, దుర్యగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తాచాటుతాం

### లక్కీడ్రా లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలి

### -మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఘన విజయం సాధించడం ఖాయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 66వేల ఓట్ల పైచిలుకు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి పుంజుకుందన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు కొరకు లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ప్రకటించారని, వారికి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కేటాయించాలన్నారు.

గత నాలుగు సంవత్సరాల నుండి మున్సిపల్ పాలకవర్గం మున్సిపాలిటీలో సమస్యలను పట్టించుకోవడంలేదని, నిరుపేదల కోసం 1250 డబుల్ బెడ్‌రూం ఇండ్లు కడితే అధికారం పోయేంత వరకు ఇండ్లను కేటాయించకపోవడం సిగ్గుచేట న్నారు. పాలకవర్గంలో ఎప్పుడూ వారికి వారికి తగాదాలే ఉండేవని, ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రా తీసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపిస్తామని, నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందంజలో ఉందన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించడంతో పాటు మున్సిపాలిటీలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఏసుప్రభు దీవెనలతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలి

### ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండాభూదేవి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రైస్తవులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చర్చిల నిర్మాణానికి తన వంతు సహకారం అందించానని సిద్దిపేటలో క్రైస్తవ భవనం నిర్మించుకున్నామన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్, ముస్లింలకు రంజాన్, హిందువులకు బతుకమ్మ పండుగాలకు కొత్త బట్టలు అందజేస్తూ వచ్చామన్నారు. యేసుక్రీస్తు మహాప్రభువు భూమి మీద ఉండే ప్రజలు సంతోషంగా, శాంతితో ఉండాలని ప్రజల మధ్య ఎలాంటి రాగద్వేషాలు లేకుండా బాగుండాలని అని యేసు క్రీస్తు బోధించారని తెలిపారు. ఏసు ప్రభు దీవెనలతో ప్రతి ఒక్కరూ సు:ఖసంతోషాలతో జీవించాలన్నారు. రాష్ట్రం, సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగాలని యేసుక్రీస్తును ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫాస్టర్లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌రావు



పివి రావు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## పివి రావు చిరస్మరణీయుడు

### -మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మాలమహానాగు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు చేసిన సేవలు చిరస్మరణీయమని మాల మహానాగు జిల్లా అధ్యక్షులు డాక్టరన బి జనార్ధన్ కొనియాడారు. శుక్రవారం సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన పివి రావు వర్ధంతి కార్యక్రమానికి జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై పివి రావు చిత్ర పటానికి పూలమాలలువ ఏసి నివాళులు అర్పించారు. పివి రావు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విజయరావు, ప్రధాన కార్యదర్శి రాజు, జెల్ల మధు సూదన్, జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేశం, ఎంపిపి అశోక్, సదానందం, అర్జున్, ప్రవీణ్ సంచుల, మొగులయ్య,మాణెయ్య సదాశివపేట మండల మాల మహానాడు అధ్యక్షులు గోపాల్, రవికుమార్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేవలందించడమే ఎస్‌బిఐ లక్ష్యం : రేణుక



మాట్లాడుతున్న ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రేణుక

**కొండపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రైతులకు సేవలందించడమే లక్ష్యంగా ఎస్‌బిఐ పనిచేస్తుందని ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రేణుక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మర్పడ్గలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో అన్నదాత దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి రుణాలు పొందవచ్చన్నారు. రైతులకు ఎబిఐ నుండి ట్రాక్టర్‌లు, హర్వేస్టర్‌లు, గేదెలు, గొర్రెలు, పాడి పరిశ్రమ ఏర్పాటుకు రుణాలు పొందవచ్చునని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ఆర్థిక అభివృద్ధి కోసం, చిన్న చిన్న పరిశ్రమాలు ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ బ్యాంకు మేనేజర్ మాన్యా నాయక్, సర్పంచ్ రజిత, ఎంపిటిసి పత్తి అంజనేయులు, పంచాయతి కార్యదర్శి, బ్యాంకు సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి

**కొండపాక, డిసెంబరర్ 22, ప్రభాతవార్త :** సైబర్ నేరాలు జరిగినపుడు వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిఎఫ్ఎల్ కౌన్సిలర్ తెలిపారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలోని మహిళ సమైఖ్య భవనంలో తొగుట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ సంఘాల సభ్యులకు సేవింగ్స్ బ్యాంకుల్లో బంగారం పై రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, బ్యాంకుల్లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి భీమా యోజన కార్యక్రమాల పై అవగహన కల్పించారు. అనంతరం ఆర్‌బిఐ క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్, మండల సమైఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శి భూలక్ష్మి, సిసిలు, ఎమ్మెస్ అకౌంటెంట్ విఓలు, గ్రామ అధ్యక్షులు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు స్వామి, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో లేకున్నా ప్రగతి పథంలో ముందుకెళతాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:**
ప్రభుత్వంలోలేకున్నా ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కృతజ్ఞత సభ కార్యాక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఎమ్మెల్యే జీఎంఆర్‌తోపాటు మాజీ శాసనసభ సభ్యులు సత్య నారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, శంకర్ యాదవ్, సపానదేవ్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామిలను నమ్మి అధికారం అప్పచెప్పారని, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు మాత్రం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో లేకున్నప్పటికిని కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మెడలు వంచైనా నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటుచేసి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా విజయానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీలు సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, దేవానందం, జడ్పీటీసీలు సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితసోమిరెడ్డి, పాండురంగరారెడ్డి, రోజా బాల్‌రెడ్డి, కార్పోరేటర్లు సింధు, ఆదర్శరెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వైస్ చైర్మన్ రాములుగౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



గణిత దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు

## ఘనంగా గణిత దినోత్సవం

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి బివిఆర్‌ఐటి కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టరనసంజయ్‌దూబె పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌తో ఆటు పాఠశాల ఉపాధ్యాయులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గనిత వాస్త్ర ప్రాముఖ్యత ను విధ్యార్థులకు తెలియజేశారు. అంతేగాక విధ్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, పాటలు, నాటికలు కార్యక్రమాలు ప్రదర్వించగా అందరిని ఎంత గానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విధ్యార్థులు పాల్గొన్నారు.

### మెటల్‌కుంట పాఠశాలలో...

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. మెటల్‌కుంట జడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్, కల్బేమల్ ఎంపిపిఎస్, రాజోలా యుపిఎస్, వడ్డి ఎంపిపిఎస్, మామిడ్గి, బసంత్‌పూర్, హుసెల్లి ఎంపిపిఎస్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలు ప్రదర్శించారు. ప్రదర్శనలలో వడ్డి యుపిఎస్ విద్యార్థి యం భాగ్యశ్రీకి ప్రథమ బహుమతి, రాజోలా ఎంపిపిఎస్ విద్యార్థి యం బాల క్రిష్ణలు ద్వితీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కె సుదర్శన్, పి ఉదయ్‌కుమార్, రమేష్, చంద్రకళ, నస్రీన్, మహేష్, వెంకటేశం, మాదయ్య, గోవిందమ్మ, ఇందుమతి, అఖిల, వాసవి, సంతోష్‌కుమరి తదితరులు పాల్గొన్నారు.

### జంగపల్లిలో...

**మిరుదొడ్డి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మనిషి దైనందిక జీవితంలో సమస్యల పరిష్కారానికి ఉపకరించేది గణిత శాస్త్రం అని జంగపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి అన్నారు. ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీనివాస రామానుజన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పిల్లలు ప్రదర్శించిన కొన్ని గణిత నమూనాలు ఎంతో అలోచింపజేసే విధంగా ఉన్నాయి. పిల్లలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి నమూనాలు ఎంతగానో దోహపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ది వెంకటేష్, కొండం శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ సాయిలు, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## 'నూతన వస్త్రధారణకు' హాజరైన ఆవుల రాజిరెడ్డి

**కౌల్చారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి నాయిని సునీత వెంకట్‌గౌడ్‌ల కుమారుడు అనిరుద్‌గౌడ్ నూతన వస్త్రాధారణ కార్యక్రమం మండల కేంద్రమైన కౌల్చారంలోని షేక్ షాబోద్దీన్ దర్గా వద్ద శుక్రవారం నిర్వహించిన నూతన వస్త్రాధారణ వేడుకలకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై అనిరుద్‌గౌడ్‌ను ఆశీర్వదించారు. ఆయన వెంట మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ కమలా పూల్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు సుహాసినిరెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హంసీబాయ్, నవీన్‌గౌడ్, గజిని వెంకట్‌గౌడ్, ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

## వితరణ అక్షింతల కలశాల ఊరేగింపు



శ్రీరామ జన్మభూమి వితరణ అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21,ప్రభాతవార్త:** శ్రీరామ జన్మభూమి వితరణ అక్షింతల కలశాలను శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణ సర్పంచి రాజిరెడ్డి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఎన్నో సంవత్సరాల తరువాత అయోధ్యలో శ్రీరామ మందిరంను నిర్మించడం భాతరదేశం గర్వించదగ్గ విషయమన్నారు. వితరణ అక్షింతల కలశాలను ఊరేగించడంతో దేవాలయానికి మరింత శక్తి సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, జీవన్,శ్రీనివాస్,రవి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన

**కొమరవెల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో ఎంపిల సస్పెన్షన్‌ను నిరసిస్తూ శుక్రవారం కొమురవెల్లిలో సిఎం రేవంత్‌రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ తీరును ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో కనకరాజు, శ్రీనివాస్, రాములుచారి, శ్రీనివాస్, సార్ల లింగం, పోతుగంటి రవి, దువ్వల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## నిందితుల రిమాండ్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాలిపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచి ఆంజనేయులును అతని అన్న సత్యనారాయణ, అల్లుడు భాను ప్రసాద్‌లు అతి కిరాతంగా కొట్టి చంపిన విషయం తెలిసిందే. శుక్రవారం నాడు నిందితులు ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు రామాయంపేట సీఐ లక్ష్మీబాబు తెలిపారు. కొంత కాలంగా సత్యనారాయణ, ఆంజనేయులుకు పొత్తులోఉన్న బోరుబావి విషయంలో తగాదాలు ఉన్నాయి. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించినప్పటికి సత్యనారాయణ మాత్రం వినకుండా ఆంజనేయులు చంపెస్తానని బెదిరించాడు. ఉద్దెశపూర్వకంగానే ఆంజనేయులను ఎలాగైన హతమార్చాలని సత్యనారయణ, భాను ప్రసాద్‌లు నిర్ణయించుకున్నారు. గత బుధవారం ఆంజనేయులు నారు మడికి నీరు పెట్టడానికి పొలం వద్దకు వెళ్లగా అక్కడే కాపు కాచుకొని ఉన్న సత్యనారాయణ, భాను ప్రసాద్‌లు విచక్షణ రహితంగా అతి కిరాతకంగా ఇనుపరాడ్డు, పారతో కొట్టి చంపారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితులిద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ లక్ష్మీబాబు తెలిపారు.



నిందితులు సత్యనారాయణ, భానుప్రసాద్


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఉపాధ్యాయులు

## బహుమతులు అందుకున్న బస్వాపూర్ విద్యార్థులు

**పుల్కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం జాతీయ స్థాయి రంగోత్సవ పోటీలు నిర్వహించారు. పోటీల్లో భాగంగా 9 రకాల పోటీలు (పేయింటింగ్, డ్రాయింగ్, ఫొటోగ్రఫీ, హ్యాండ్‌రైటింగ్) నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు 50 బహుమతులను కైవశం చేసుకున్నారు. 8వ తరగతిలో విద్యను అందుకుంటున్న సాయి వర్షిత్‌రెడ్డి హ్యాండ్ రైటింగ్‌లో 2వ బహుమతితో పాటు పాఠశాలకు 33 గోల్డ్ మెడల్‌లు 10 కాంస్య పథకాలు, 7 వివిధ రకాల బహుమతులు అందుకున్నారు. విద్యార్థులు పోటీలో తలపడేలా సహకరించిన ఉపాధ్యాయులు రజిని, బహుమతులు అందుకున్న విద్యార్థులందరిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## పాఠశాల తనిఖీ...

వార్త ప్రభావం


పాఠశాలను తనిఖీ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆరోగ్యం

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** సమయానికి ముందే పాఠశాలకు తాళం వేసి వెళ్లిపోయిన విషయాన్ని ప్రభాతవార్త ఈ నెల 22న సమయానికి రారు.. సమయ పాలన పాటించరు శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్పందించారు. ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులు అనారోగ్యంతో అవస్థలు పడుతున్నందునే ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులను చికిత్స నిమిత్తం తరలించేందుకు ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి రావడంతో పాఠశాలను ముందుగా మూసివేసినట్లు హెచ్‌ఎం ఆరోగ్యం తెలిపారు. ఇక ముందు ఉపాధ్యాయులు సమయ పాటించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సిర్గాపూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** 2024-2025 సంవత్సరంలో 5వ తరగతిలో చదువుకునేందుకు ఆయా గురుకుల పాఠశాలల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్యామలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతితో ప్రవేశం పొందేందుకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులను జనవరి 6వ తేది లోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 11వ తేదిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు పాఠశాలల్లోని పనిదినాల్లో సంప్రదించాలని కోరారు.

## బసవ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డికి సన్మానిస్తున్న భాల్కి పీఠాధిపతి

**నారాయణఖేడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోగల చెన్న బసవ పట్టదేవర దేవస్థానం 134 జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా బాల్కి పీఠాధిపతి చెన్న బస్వ పట్టాదేవరు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మెమొంటో అందజేసి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతులు స్వాములు, నారాయణఖేడ్ మున్సిపల్‌కౌన్సిలర్ దారం శంకర్‌సేట్, గుండేరావు, అనిల్‌పాటిల్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు : తహసీల్దార్


పభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్‌చారి

**శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని తహశీల్దార్ శ్రీనవాస్‌చారి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామ శివారులోగల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 19లో ఇటీవల శివ్వంపేట జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా సదరు ఇళ్ల స్థలాల భూమిని చుట్టూ కడీలు వేసి బౌండరీ ఫిక్స్ చేయగా దొంతి గ్రామానికి చెందిన చెన్నగారి సత్తయ్య, మంగమ్మ దంపతులు రెండు రోజుల క్రితం కడీలను తొలగించినట్లు చెప్పారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.

## షాబుద్దీన్ దర్గాను దర్శించుకున్న బిజేపి నేత

**జహీరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలోని హజ్రత్ షేక్‌షహబుద్దీన్ తుర్కీ దర్గాను శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్, భారతీయ జనతా పార్టీ నాయకులు యం జైపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. దర్గాకు చేరుకున్న బిజేపినేత జైపాల్‌రెడ్డిని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డికి దర్గాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మల్చల్మ సహకారం బ్యాంక్ చైర్మన్ ఎం.ముచ్చిరెడ్డి, నాయకులు అఫ్సర్ దిల్‌దార్ పాల్గొన్నారు.


దర్గాలో చాదర్‌ను సమర్పిస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి


పాపన్నపేటలో గణిత దినోత్సవంను జరుపుకుంటున్న దృశ్యం


బర్దిపూర్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు


మెదక్‌లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకల దృశ్యం


చిన్నశంకరంపేట రామానుజన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం


సెలిగిర పాఠశాలలో గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు


మోర్గి మాడల్ పాఠశాలలో గణిత దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**
పట్టణంలోని మంజీరా విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజ జీవితంలో మాథ్స్ ఉపయోగాన్ని తెలిపే నాటికలను ప్రదర్శించారు. అలాగే మాథ్స్ క్విజ్, మాథ్స్ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు మాథ్స్ సూత్రాలు, చిహ్నాలు, సిద్ధాంతాలు తెలిపే రంగ వల్లితో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పుట్టి సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి, మౌనిక, జయప్రకాష్, స్రవంతి, సౌందర్య, శ్యామల, అమూల్య, అనిల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:**
ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో ఒకరైన శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం గర్వకారణమని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని (శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని) ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత సహస్రబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణిత సిద్ధాంతాలను సూత్రాలను అందించిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. గణిత దినోత్సవాన్ని పురష్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వెంకటేశం, పద్మ, జాకీర, అశోక్, నాగరాజు, రాజు, సుకన్య, జరీనా, షబానా, సుభాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**బర్దీపూర్‌లో...**

**ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త:**
మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగిశెట్టి, ఉపాధ్యాయులు ప్రణతి, మొగులయ్య, విజ్ఞాన జ్యోతి కరస్పాండెంట్ బి నాగన్న, శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మెదక్‌లో...**

**మెదక్ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**
శ్రీనివాస రామానుజన్ గణిత పితామహుడు అని, ఆయన ప్రతిపాదించిన గణిత ప్రతిపాదనలు విశ్వజనీనమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. హుస్సేన్ అన్నారు. శుక్రవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ గణిత ప్రతిపాదనలు ఆధునిక గణిత శాస్త్ర అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించాయన్నారు. గణితశాస్త్ర అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణిత శాస్త్రం ప్రతి మనిషి నిత్య జీవితంలో ఒక భాగమై ఉందని, ప్రాచీన కాలం నుండే నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలను స్థాపించి ప్రపంచానికి ఎందరో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను అందించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించి క్విజ్, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వామనమూర్తి, తిరుమల మూర్తి, పశుపతి శర్మ, వేణుగోపాల్‌రావు, అంజయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21,ప్రభాతవార్త:**
సంఖ్యా శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణిత పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా, సిబ్బంది పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**


మ్యాథమేటిక్స్ సింబల్స్‌తో చిన్నారులు

**మనూర్, డిసెంబరు 22, ప్రభాతవార్త:**
మండలంలోని సెలిగిర పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు నర్సప్పను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయులు సిహెచ్ నర్సప్ప, మంజుల దేవి, సాయిబాబా, నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

**మోర్గి పాఠశాలలో...**

**నాగల్‌గిద్ద, డిసెంబరు 22, ప్రభాతవార్త:**
మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని (రామానుజన్ జన్మదినం) ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, వెంకట్రావు, ఉపాధ్యాఉలు పాల్గొన్నారు.


బర్దీపూర్‌లో బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

## దత్తగిరిలో శ్రీరేణుక మాతకు బోనాల సందడి

**ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తేదీన నిర్వహించే దత్తాత్రేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలోని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్థులు శివసత్తుల పూనకాల, పోతురాజుల విన్యాసాల మధ్య అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. బోనాలతో ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, మాతృశ్రీ అనసూయమాతలు సాదరంగా స్వాగతం పలికారు. దత్తజయంతికి ముందు రేణుకా మాతకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

## సికింద్లాపూర్ దేవస్థానం హుండీ ఆదాయం రూ. 3 లక్షల 12 వేలు

**శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త:** మండలపరిధిలోని సికింద్లాపూర్‌లో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం 9 నెలలకు సంబంధించి హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించడం జరిగింది. హుండీ లెక్కింపులో భాగంగా దేవస్థానానికి రూ. 3,12,105 ఆదాయం సమకూరిందని దేవస్థానం పాలక మండలి తెలిపింది. అదేవిధంగా దేవస్థానానికి చెందిన వేలంపాటలో భాగంగా పులిహోర, లడ్డు, కొబ్బరికాయల వేలంపాట కూడా నిర్వహించారు. కొబ్బరికాయలు విక్రయించే హక్కును గోమారం గ్రామానికి చెందిన సింగిరెడ్డి నవీన్‌రెడ్డి రూ. 1,78,000 కైవసం చేసుకోగా, పులిహోర, లడ్డు వేలంపాటను బీరంగూడకు చెందిన టి.విశ్వనాథం రూ. 1,60,000 కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకులు రంగారావు, కార్యనిర్వహణాధికారి శశిధర్, అర్చకులు ధనుంజయశర్మ, సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచి రామారం నర్సింలు, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి పటేల్, పోలీసు సిబ్బంది మురళి పాల్గొన్నారు.

## నేడు ఉత్తర ద్వార దర్శనం

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏదాదశి)ని పురస్కరించుకుని మండలంలోని వెండికోల్ గ్రామంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటి బాధ్యులు, నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎంపీలను సస్పెండ్ చేయడం హేయమైన చర్య

**మెదక్ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీలను పార్లమెంట్ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం యావత్ భారతదేశ ప్రజలను అవమానించినట్లే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు కొన్ని రోజుల క్రింత అగంతకులు పటిష్ట భద్రత ఉన్న పార్లమెంట్‌లోని చొరబడిన ఉదంతాన్ని గురించి బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లులను పాస్ చేయడానికి కుట్రపూరితంగానే కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేయడం జరుగుతుందని, పటిష్టమైన భద్రత ఉన్న పార్లమెంట్‌లోకే అగంతకులు చొరబడటాన్ని ప్రశ్నించడాన్ని భాజపా ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గూడూరి కృష్ణాగౌడ్, రవి, పవన్, ఇస్మాయిల్, మోహన్‌గౌడ్, భూపతి, అశోక్‌రెడ్డి, సంజీవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన మెదక్ రామాలయం

## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన విష్ణు దేవాలయాలు

**మెదక్ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మార్గశిర మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా ప్రజలు భావిస్తారు. ఈ రోజు విష్ణువు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనాన్ని ఇస్తారని, రుషులు, సకల దేవతలు వైకుంఠంలోని ఈ ద్వారం ద్వారానే ఆ మహా విష్ణువును దర్శిస్తే మహా భాగ్య కలుగుతుందని భావిస్తారు. ప్రాత:కాలాన వైష్ణవ దేవాలయాలు భక్తులతో పోటెత్తుతాయి. ఈ ద్వారం ద్వారా దర్శిస్తే సకల పాపాలు, దోషాల నుండి విముక్తి కలిగి పునర్జన్మ ఉండదని, విష్ణువులో ఐక్యం అవుతారని, ఆత్మా సాక్షాత్కరం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలోని వైష్ణ దేవాలయాలు అన్ని భక్తుల రాక కొరకు ఆయా దేవాలయాల కమటీలు భక్తులు సౌకర్యార్థం వసతులు కల్పించారు. ముక్కోటి ఏకాదశి రోజు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా చలిని సైతం లెక్క చేయకుండా ప్రాత:కాలం నుండే విష్ణుమూర్తిని దర్శిస్తారు. ఆశాడ మాసంలోని ఏకాదశి రోజున సముద్రం మధ్యలో ధ్యాన యోగంలో నిమగ్నమైన విష్ణువు ఐదు నెలల తరువాత ఈ రోజున భక్తులకు దర్శనమివ్వడం విశేషం. అందువల్ల ఐదు మాసాల తరువాత ఈ విశేష కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా ఉత్తర ద్వారం ద్వారా దర్శిస్తారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్


విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, బచ్చుగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బీరప్ప, అక్క మహంకాళి దేవాలయం విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సుమతి, రామచందర్, పోచారం సర్పంచి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు


మత పెద్దలతో తహసీల్దార్ రవీందర్

**జహీరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈనెల 23వ తేదీన ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో క్రైస్తవులకు క్రిస్మస్ వేడుకలు, విందును ఏర్పాటుచేసినట్లు తహసీల్దార్ రవీందర్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలను విజయవంతంగా జరుపుకునేందుకు శుక్రవారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో క్రైస్తవ పాస్టర్లు, మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలైన క్రైస్తవులకు కానుకలు అందచేసి విందును ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, సాంఘ సేవకులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని రవీందర్ కోరారు.

## పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాట్రియాల సర్పంచ్ మైలారం శ్యామ్ ఓ పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేసారు. శుక్రవారం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని పేద వధువు వివాహంలో ఆయన పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠపురానికి భక్తుల పాదయాత్ర


సంగారెడ్డిలోని వైకుంఠపురానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులు

**చౌటకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త :** శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చౌటకూరు నుంచి భక్తులు సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురానికి శుక్రవారం పాదయాత్రగా బయలుదేరారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయంలో ఉత్తర ద్వార దైవదర్శనం చేసుకునేందుకు భక్తులు ప్రతి సంవత్సరం వైకుంఠపురానికి పాదయాత్రగా వెళుతూ ఉన్నారు. గ్రామ శివారులోని శ్రీకాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కాషాయజండాలను చేతబూని ఎడ్ల బండ్లను మామిడి తోరణాలతో అలంకరించుకుని చెరుకు గడలను చేతపట్టుకుని స్వామివారిని స్మరిస్తూ పాదయాత్రను ప్రారంభించారు. భజన మండలి భక్తులు, కుటుంబసభ్యులు మంగళహారతులు ఇచ్చి పాదయాత్రను సాగనంపారు. పాదయాత్ర అకోలా నాందేడ్ జాతీయ రహదారిగుండా వైకుంఠపు రానికి చేరుకోనుంది. మండలంలోని కోర్పోల్ గ్రామస్థులు ఎడ్ల బండ్లను అందంగా ముస్తాబుచేసుకుని పాదయాత్రగా భక్తులు వైకుంఠపురానికి తరలివెళ్లారు.

## విద్యార్థులకు టై బెల్టులు అందచేసిన సర్పంచ్

**పాపన్నపేట, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ పబ్బతి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం టై, బెల్టులు అందచేశారు. సర్పంచ్ సొంత డబ్బులతో విద్యార్థులకు టై, బెల్టులు అందచేసినట్లు ప్రధానోపాధ్యాయులు కొత్తూరు రాజయ్య తెలిపారు. టై, బెల్టులు అందుకున్న విద్యార్థులు సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డికి, అందుకు కృషి సల్పిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నందిత వీర్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ జైలు, ఉపాధ్యాయులు అంబికా సోని, వసంత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబానికి స్రవంతి నవీన్‌గుప్త ఆర్థిక సహాయం

**శివ్వంపేట, డిసెంబర్22 ప్రభాతవార్త:** శభాష్‌పల్లి గ్రామానికి చెందిన పేదింటి కుటుంబానికి శివ్వంపేట మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నేత పులిమామిడి స్రవంతినవీన్‌గుప్త శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. శభాష్‌పల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల లక్ష్మీ, లక్ష్మణ్‌గౌడ్ దంపతుల కూతురు కరుణశ్రీ వివాహానికి స్రవంతి నవీన్‌గుప్త రూ. 10 వేల అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కె.రవీందర్‌గౌడ్, వారాల గణేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఇసారపు రాజు, వర్రె మల్లేష్‌యాదవ్, అయ్యంగారి యాదగిరి, అయ్యంగారి నర్సింలు, ప్రశాంత్, షాదుల్లా, వెంకట్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**అమీన్‌పూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీ ఫర్ యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, చంద్రకళగోపాల్, ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొల్లూరు యాదగిరి, వీ ఫర్ యూ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పి. వినోద్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.